కోటమైసమ్మ రోడ్డు త్వరగా పూర్తిచేయాలి

మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి

గజ్వేల్, మార్చి 2 (ప్రభాతవార్త): ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోటమైసమ్మ వరకు రోడ్డు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిల్లీవాలా హోటల్ దగ్గర నుండి కోటమైసమ్మ దేవాలయం వరకు పనులు మొదలుపెట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు విస్తరణ పనులు పూర్తికాకపోవడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ నిర్లక్ష్యమా లేక ప్రభుత్వ నిర్లక్ష్యమా అని అన్నారు. ఇళ్ళు పోయిన బాధితులందరికీ ఇళ్ళు ఇవ్వాలని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల దుమ్ము దూళితో కోటమైసమ్మ రోడ్డులో ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఏడాదికి పైగా కిలోమీటర్ రోడ్డు చేయలేకపోతున్నారని, ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యత లేకపోవడమే దీనికి కారణమని అన్నారు. గజ్వేల్ బస్టాండ్‌లో రాత్రి అయితే ప్రయాణీకులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, పట్టించుకునే నాథుడే లేడని, ప్రజాప్రతినిధులు మనస్పర్థలు వీడి అభివృద్ధిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

ప్రజ్ఞాపూర్ కళాకారునికి దక్కిన అరుదైన గౌరవం

అవార్డు అందుకుంటున్న ప్రవీణ్

గజ్వేల్, మార్చి 2 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన పూదరి ప్రవీణ్ అనే కళాకారుడు కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన గోవా ఇంటర్నేషనల్ అవార్డులో భాగంగా డాక్టరేట్ పిహెచ్‌డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పాటలపై మక్కువ పెంచుకున్నానని, పాటలు అంటే తనకు ఎంతో ఇష్టమని, నా పాటలను గుర్తించిన కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రజ్ఞాపూర్‌కు చెందిన ఎల్ల సిద్ధులు వెన్నెల కళాబృందం సహకారంతో ఇంత ఎత్తుకు ఎదిగానని, నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపు తున్నానన్నారు. గోవా ఇంటర్నేషనల్ డాక్టరేట్ పిహెచ్‌డి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరింత కష్టపడి తన ప్రతిభను చాటేందుకు కృషి చేస్తానని అన్నారు.

అంగడికిష్టాపూర్‌లో గ్రామకంఠ భూములను పరిశీలిస్తున్న ముజామిల్‌ఖాన్

గ్రామకంఠ భూములకు పట్టాలు అందిస్తాం

అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్

మర్కుక్, మార్చి 2 (ప్రభాతవార్త): గ్రామకంఠ భూములకు పట్టాలు ఇచ్చేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం మర్కుక్ మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి డ్రోన్ కెమెరాల ద్వారా సర్వే నిర్వహించడం జరిగింది. గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అధికారులు, గ్రామ సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్‌తో కలిసి డ్రోన్ కెమెరా ద్వారా సూచించిన హద్దులను పరిశీలించి గ్రామస్తులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ మాట్లాడుతూ త్వరలోనే గ్రామకంఠ భూములకు పట్టాలు అందిస్తామని, గ్రామస్తులు అధికారులకు సహకరించాలని సూచించారు. సంబంధిత అధికారులకు సర్వేపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ, ఎంపిడిఓ, డిఎల్‌పిఓ ఎంపిఓ, గ్రామస్తులు రాము గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

కుర్తివాడలో మహిళ ఆత్మహత్య

పాపన్నపేట, మార్చి 2, ప్రభాతవార్త: జీవితంపై విరక్తి చెంది ఓ వివాహిత మహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కుర్తివాడలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సార బృాగమ్మ (40) భర్త సార భూమయ్య గత కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో అనంతలోకాలకు చేరిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ జవనం సాగిస్తోంది. భాగమ్మకు జీవితంపై విరక్తి చెంది బుధవారం ఆర్ధరాత్రి గ్రామానికి చెందిన విఠల్ ఇంటి ముందు ఉండే సిరాకు ఉరివేసుకుంది. అటుగా వెళ్లిన వారు పరిస్థితిని గమనించి భాగమ్మను చికిత్స నిమిత్తం ఆటోలో మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే భాగమ్మ మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించారన్నారు. మృతురాలి సోదరుడు భోగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

సీఎం బిడ్డకు ఒక న్యాయం.. నిర్వాసితులకు ఒక న్యాయమా...!?

టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

నిర్వాసిత మహిళలతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

అక్కన్నపేట, మార్చి2, ప్రభాతవార్త

సీఎం సద్దకుని బిడ్డకు పెళ్ళయిన తర్వాత ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చిన ప్రభుత్వం గౌరవెల్లి భూనిర్వాసిత ఆడబిడ్డలకు ఎందుకు ఇవ్వరని పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వాని ప్రశ్నించారు. గురువారం రోజున హాథ్ సే హాథ్ యాత్రలో భాగంగా రేవం త్‌రెడ్డిని పెడ్లయిందన్న కారణంతో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి అర్హు లుగా ప్రకటించిన గౌరవెల్లి భూనిర్వాసిత మహిళలు రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా భా నిర్వాసిత మహిళలు ప్రభుత్వ తీరును రేవంత్‌రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సద్దకుని కూతురుకి పెళ్లయిన తర్వాత ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిర్వాసితులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడాటిపల్లి సర్పంచ్ రాజిరెడ్డి, నిర్వాసిత మహిళలు, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పని దినాలు 150 రోజులకు పెంచాలి

జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ

చిన్నకోడూరు, మార్చి 2, ప్రభాతవార్త :

ఈజీఎస్ ఉపాధి కూలీల పని దినాలు 150 రోజులకు పెంచాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం 13 విడత నిర్వహించిన సామాజిక తనిఖీ ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు హరితహారంలో నాటిన మొక్కలు సీసీ రోడ్డు ,పశువుల పాకలు తదితర సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్నారు. అన్ని గ్రామాల్లో అడిట్ జరిగిందని నిధులు దుర్వినియోగం కాకుండా పనులన్నీ జరుగుతున్నాయన్నారు. సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఇతర రాష్ట్రాల రాష్ట్ర స్థాయి అధికారులు వచ్చినట్లు తెలిపారు. కరోనా కారణంగా మూడు సంవత్సరాల నుంచి సామాజిక తనిఖీ జరగలేదన్నారు. ఈజీఎస్ కింద కూలీలకు వంద రోజుల పని సరిపోవడం లేదన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డిఏ పిడి గోపాల్‌రావు, ఎపీడి కంసల్యాదేవి, సీఆర్‌పిలు చెన్నకేశవులు, యాదగిరి, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సోమిరెడ్డి, అయా గ్రామాల సర్పంచ్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్టీ బృందం 31 మంది సభ్యులు ఈజీఎస్ ద్వారా చేపట్టిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో పాల్గొని ప్రజాభిప్రాయాల్లో పలు అభివృద్ధి పనులు తదితర అంశాలపై వివరాలు సేకరించారు.

కేంద్ర ప్రభుత్వంపై భగ్గుమన్న బిఆర్ఎస్

గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని రాస్తారోకో, ధర్నాలు

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, మార్చి 2 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచినందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ రాజీవ్‌రహదారిపై గురువారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడి వంట గ్యాస్ సిలిండర్‌తో పాటు నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ ఇంత ధరలు పెంచిన దాఖలాలు లేవని, నరేంద్రమోడి సామాన్య ప్రజల నడ్డి విరిచేవిధంగా పాలన సాగిస్తున్నారన్నారు. దేశ ప్రజలందరూ నరేంద్రమోడి పాలనపై అసంతృప్తిగా ఉన్నారని, కార్పోరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న మోడిని రానున్న రోజుల్లో ప్రజలు గద్దె దించడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు గజ్వేల్ నియోజకవర్గ స్థాయిలో ప్రజ్ఞాపూర్ రాజీవ్‌రహదారిపై ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి 2 గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్ అయ్యింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, ఏఎంసి చైర్మన్‌లు మాదాసు శ్రీనివాస్, జహంగీర్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు నూనె కుమార్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, స్థానిక కౌన్సిలర్లు పంబాల అర్చనశివకుమార్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, పట్టణ ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు మర్రి స్వామి, 15వ వార్డు అధ్యక్షుడు డాకని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్, మే2, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వాహబ్ అన్వర్‌ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఎంపిపి లకావత్ మానససుభాష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ అనితశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిబీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్‌లు రోడ్డు పై బైటాయించి కట్టెల పోయ్యిపై వంట చేసి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి నిత్యవసర వస్తుల ధరలతో పాటు గ్యాస్ ధరలను పెంచుతూ పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలతో నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. దేశంలో మార్పు రావాలంటే బిజెపి ప్రభుత్వాన్ని బొందపెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టంకట్టాలన్నారు. అనంతరం ప్రధాని మోడీ దిస్టిబొమ్మను ధగ్ధం చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు బోజు రమాదేవి రవిందర్, కొంకటి రళినిరవి, వాల సుప్రజనవీన్‌రావు, బొజ్జ హరీష్‌తో పాటు ఆ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజుతో పాటు ఆ యా గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నకోడూర్‌లో..

చిన్నకోడూర్, మార్చి2, ప్రభాతవార్త

పేదప్రజల బ్రతులకులపై కేంద్ర ప్రభుత్వం భారం మోపుతుందని జిల్లా జడ్పి చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ మండిపడ్డారు. గురువారం రోజున చిన్నకోడూర్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలకు పెంచడాన్ని నిరసిస్తూ స్థానిక మహిళలతో కలసి రోడ్డుపై కట్టెల పొయ్యిపై వంటచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి వంట గ్యాస్, నిత్యవసర వస్తుల ధరలను పదే పదే పెంచుతూ మధ్యతరగతి, పేద ప్రలజ నడ్డి విరుస్తున్నా రన్నారు. రానున్న రోజుల్లో కేంద్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పేరోజులు దగ్గరపడ్డానిన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాణిక్యరెడ్డి, మార్కెట్ చైర్మెన్ వనితరవిందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్ చంద్రం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

బెజ్జంకి, మార్చి2, ప్రభాతవార్త

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిస్టిబొమ్మను దగ్ధం చేశారు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో స్థానిక ఎంపిపి లింగాల నిర్మల, జడ్పిటిసి కనగండ్ల కవితలు పాల్గొని రోడ్డుపై కట్టెల పొయ్యి వెలిగించి వంటావార్పు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్నప్పుడు గ్యాస్ ధర 540రూ ఉండగా ప్రస్తుతం 12వందలకు పెంచడం సమంజసం కాదన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మెన్ కచ్చు రాజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, పలు విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న ప్రతాప్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కట్టెల పొయ్యిపై నిరసన తెలుపుతున్న జడ్పి చైర్‌పర్సన్

నిరసన వ్యక్తం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలి : కలెక్టర్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం తప్పనిసరిగా ఈ సంవత్సరం లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు. గురువారం రోజున జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో ఆయిల్ ఫాం సాగుపై వ్యవసాయ, ఉద్యానవనశాఖ, ఆయిల్ ఫ్రెడ్ కార్పోరేటషన్ అధికారులు, మండలలా ఏఓలు, ఎడిఓలు, ఎఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగులో పురోగతి రావాలన్నారు. అధికారులు రైతుల వద్దకు వెళ్లి సాగుకు ముందుకు వచ్చేలా ప్రేరేపించాలన్నారు. మార్చి 31లోపు ఈ సంవత్సర లక్ష్యాన్ని చేరుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు ఎంచుకున్న వ్యవసాయ క్షేత్రాన్ని డిడి పేమెంట్ కాగానే భూమిని చదును చేసి పిటిమెంట్ మార్కెటింగ్ ట్రించింగ్ చేపించాలన్నారు. అయిల్ ఫెడ్ అధికారులు కొఠారి, జైన్, గ్లోబల్, ఇతర కంపనీలు త్వరగా పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. పనుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుబ్బాక మండలంలో పనులను పర్యవేక్షించాలని ఆయిల్‌ఫెడ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డికి తెలిపారు. మలివిడత సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యానవనశాఖ అధికారి రామలక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

గౌరవెల్లి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిఎం కెసిఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును ఒక సదుద్దేశ్యంతో మొదలు పెట్టారని.. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అధికారులను అదేశించారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రశా ంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ ఈఈ రాములు, ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి గౌరవెల్లి ప్రాజెక్టుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. తండా ప్రాంత వాసులైన గిరిజన నిర్వాసితులకు అందాల్సిన 21 కోట్ల రూపాయాల నష్ట పరిహారం విషయంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా వీలైనంత త్వరగా అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌కు సూచించారు.

మత్స్యకారులలో కొత్త వెలుగులు

జిల్లాలోని మత్స్యకారుల జీవితాల్లో కొత్త రోజులు వెలుగులు వచ్చాయని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కు సాగునీరు రావడంతో మత్స్య సంపద పెరిగిందని జిల్లాలోని రంగనాయక సాగర్, అంతగిరి రిజర్వాయర్‌లతో మత్స్యకారులు చేపలు పట్టడానికి ప్రభుత్వం అమోదం తెలిపిందన్నారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ శ్వేత, ఇరిగేషన్ ఈఈ గోపాలకృష్ణ. మత్స్యశాఖ అధికారి రాములు, నియెజాకవర్గంలోని ప్రజాప్రతినిధులతో కలిసి మత్స్యకారుల పురోభివృద్ధి, రిజార్వాయర్లలో చేపలు పట్టే అంశం, 58, 59 జీవోలు, సుడా ప్రగతి ఇతరత్రా జిల్లా అభివృద్ధిపై మంత్రి సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 28 వేల మంది మత్స్యకారులు ఉన్నారని వారందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలన్నారు. 58, 59 జీవోలకు సంబంధించి లబ్దిదారులతో త్వరగా పేమెంట్స్ కట్టించివారికి క్రమబద్ధీకరణ చేసిన పట్టాలు పంపిణికి సిద్దం చేయాలని కలెక్టర్‌ను అదేశించారు.

వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తాం

మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 2, ప్రభాతవార్త :

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చరిత్ర, పనీతీరు తెలిపి విజయం సాధించి, రాష్ట్రంలో అధికారం చేపడుతామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం నాడు ఆయన రామా యంపేటకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బలం మరియు బలహీనత పార్టీలో ఉన్న గ్రూపులేనని అన్నారు. పార్టీలో ఇలాంటి గ్రూపు విభేదాలు కాంగ్రెస్‌కు కొత్తేమి కాదని, చివరికి అందరం ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మారుతున్న రాజకీయాల పరిణామాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కూడా పలు మార్పులు చేస్తుందన్నారు. పార్టీలో నేను అనే ఆలోచించకుండా మనము అని అందరూ ఆలోచిస్తే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితీరును ప్రజల్తోకి తీసుకెళ్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా అభివృద్ధి కావలసి ఉందని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఉన్న క్యాడర్ బిజెపికి లేదని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిని కాంగ్రెస్ పార్టీ మంచి ఓటు బ్యాంకు కలిగి ఉందని తెలిపారు. పార్టీలో ఐక్యత చాటి వచ్చే ఎన్నికల్లో విజయం దిశగా దూసుకెళ్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చౌదరి సుప్రభాత్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, 1వ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ

ఎమ్మెల్యే రఘునందన్‌ను ఊర్లల్లో తిరుగనీయొద్దు

ఎంపీ, బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక, మార్చి2 , ప్రభాతవార్త: గ్యాస్ ధరను పంచిన బిజెపి ని గద్దెదించేవరకు మా ఉద్యమం ఆగదు అని మెదక్ ఎంపీ, జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తప్రభాకర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంపుకు నిరసనగా గురువారం దుబ్బాక పట్టణంలో బస్టాండ్ ఎదుట ఎంపీ కొత్తప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ లతో కలిసి ధర్నా నిర్వహించిన అనంతరం స్థానిక బస్టాండ్ ఎదుట దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్యాస్ ధరను పెంచిన బిజెపి ని గద్దెదించేవరకు మా ఉద్యమం ఆగదు అన్నారు. దేశంలోని బిజెపేతర రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని పడగొట్టి తమకు అనుకూలంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటికరణచేసిన సంస్థలను అదాని, అంబానీలకు అమ్మి వేలకోట్లాను దండుకుంటున్నారన్నారు. పార్లమెంటులో మన రాష్ట్రం బిజెపి ఎంపీలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏ ఒక్క సారి కూడా మాట్లాడాలేకపోయారన్నారు. బిఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో తెలంగాణ అభివృద్ధి కోసం మాట్లాడం, ధర్నాలు చేయడం జరుగుతుందాన్నారు. రూ. 1175 రూపాయల తో గ్యాస్ కొనడం దారుణం మన్నారు. మహిళ కండ్లలో కన్నీరు తెప్పిస్తుంది బిజెపి అని ఉప్పు నుండి మొదలుకుని ప్రతి నిత్యావసర వస్తువుల్లో ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుంది కేంద్ర ప్రభుత్వమన్నారు. నల్లధనాన్ని వెనక్కి తీస్తానని గతంలో చెప్పిన మోడీ నేటికీ తీసింది లేదు 15 లక్షలు పేదల అకౌంట్లో వేసింది లేదన్నారు. వేల కోట్ల విలువ చేసే ఆస్తులు మోడీ అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు. దేశంలో ఏ టెండర్ పడ్డ గుజరాత్ కంపెనీకె అప్పజెప్పుతుం మోడీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. నీచ నికృష్టమైన పరిపాలన దేశంలో కొనసాగుతుంది. పొద్దున లేస్తే కెసిఆర్ ను ప్రభుత్వాన్ని తిట్టడమే బిజెపి నాయకుల పని గతంలో పాలించిన బిజెపి పాలన ఎటు పోయింది ఇప్పుడు ఇంత దౌర్భాగ్యంగా మోడీ పాలన ఎం దుకు వచ్చింది ప్రశ్నించారు. బిజెపిని గద్దె దించేందుకే బిఆర్ఎస్ స్థాపించడం జరిగిందన్నారు. పెద్ద పెద్ద కంపెనీలను చేజేక్కించుకొని ప్రజలను మోసం చేస్తుంది కేంద్ర ప్రభుత్వం మన్నారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలను ఆరు నెలల్లో నెరవెర్చక పోతే రాజీనామా చేస్తానన్నా ఎమ్మెల్యే రెండేల్ల పొదైతుంది రాజీనామ చేసిండా అన

మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్

మూడు రాష్ట్రాల్లో బిజెపి గెలవడంపై హర్షం

పెద్దశంకరంపేట, మార్చి 2 ప్రభాతవార్త: మూడు ఈశాన్య రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల పెద్దశంకరంపేట ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలోనూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట మండల బీజేపీ నాయకులు బండ శ్రావణ్, బుగుడాల కృష్ణ, దమ్ము సాయిలు, విశ్వనాథం, సురేష్ తదితరులు ఉన్నారు.

దేశానికే ఆదర్శం కంటి వెలుగు:ఎమ్మెల్యే

కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి, మార్చి 2 ప్రభాతవార్త: కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కుకునూరు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం వద్ద కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి అద్దాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో దగ్గర చూపు ఉన్నవారికి వెంటనే కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, దూరపు చూపు ఉన్న వారికి కొద్ది రోజుల్లో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సర్పంచి ప్రీతి మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, తహశీల్దార్ నాగవర్ధన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మురళి, బీఆర్ఎస్ నాయకులు, డాక్టర్లు పాల్గొన్నారు.

శేరిలా గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

బాల బాలికల హక్కుల గురించి అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వెల్దుర్తి, మార్చి 2 ప్రభాతవార్త: వెల్దుర్తి మండలం శేరిలా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మీ, టీచర్ దేవలత, సర్పంచి భాగ్యమ్మఆంజనేయులు అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. శేరిలా గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుకు హాజరైన స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ ఈ సందర్భంగా మాట్లడుతూ బాల్యవివాహాలు, బాల బాలికల అక్రమ రవాణా, బలవంతంగా పనులు చేయించడం, హోటల్, కిరణా షాపుల్లో మగ్గుతున్న బాల బాలికలను రక్షించడం, హక్కులను కాపాడటం తమ బాధ్యతగా ఉంటుందన్నారు. నూతనంగా ఏర్పాటైన బాలల పరిరక్షణ కమిటీలో చైర్మన్‌గా సర్పంచిభాగ్యలక్ష్మీ ఆంజనేయులు, కన్వీనర్‌గా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు దేవలత, సభ్యులుగా ఈవో బలరాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఏఎన్ఎం స్రవంతిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల అశోక్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, సత్తయ్య, మల్లేశం తదితరులు ఉన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ, గౌసియా, మంగేశ్వరి, దుర్గ, నాగమణి పాల్గొన్నారు.

వెల్దుర్తి తహసీల్దార్‌గా నాగవర్ధన్

వెల్దుర్తి, మార్చి 2 ప్రభాతవార్త: నూతన తహసీల్దార్‌గా నాగవర్ధన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తహశీల్దార్‌గా పనిచేసిన సురేష్‌కుమార్ హైదరాబాద్ సీసీఎల్ఆర్‌కు బదిలీ అయ్యారు. వెల్దుర్తిలోనే డిప్యూటీ తహసీల్దార్‌గా కొనసాగిన నాగవర్ధన్ తహశీల్దార్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడివో



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రవిణ్

చిన్నశంకరంపేట, మార్చి 2, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రవిణ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కామారం తండాలో ఆయన రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు ఎవరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ఈ కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి కంటి అద్దాలతో పాటు మందులను కూడ ఉచితంగా అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీ, ఎంపీటీసీ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 2 ప్రభాతవార్త: మెదక్ జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని ఎస్టీయూటీఎస్ మెదక్ జిల్లా ప్రధానకార్యదర్శి రాజగోపాల్‌గౌడ్ గురువారం కోరారు. మెదక్ జిల్లాలో సుమారు 8 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, విలేకరుల సౌకర్యార్థం జిల్లాకేంద్రంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి స్పందించి త్వరలో మెదక్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న జెడ్పీ జీపీఎఫ్ లోన్, పార్ట్‌ఫైనల్, పెండింగ్ బిల్లులను ఆర్థికశాఖ మంత్రితో మాట్లడి విడుదల చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ మెదక్ జిల్లా బాధ్యులు భూపతిగౌడ్, నర్సింగరావు, శ్రీనివాస్, బాలకృష్ణ, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

పుస్తెలు, మెట్టెలు బహూకరణ

శివ్వంపేట, మార్చి 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని భీమ్లా తండా గ్రామ పంచాయతీకి చెందిన పంతుల్య కూతురు మంజుల వివాహానికి పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ పుస్తెలు,మెట్టెలు బహూకరించారు. అదేవిధంగా పోతులబోగుడ గ్రామంలో నిర్మించతలపెట్టిన పోచమ్మ గుడి దేవాలయ నిర్మాణానికిగాను చైర్మన్ వెంకట్రామిరెడ్డి రూ. 5 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, భీమ్లా తండా సర్పంచి చెన్నా నాయక్, సికింద్లాపూర్ సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి, నాయకులు మాలోత్ మదన్‌లాల్, బానోత్ రవినాయక్, సంజీవచారి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట, మార్చి2 ప్రభాతవార్త: రైతులు ఐక్యంగా ఉండి కూరగాయలతో పాటు ధాన్యాన్ని విక్రయాలు కొనసాగిస్తే ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోమారం గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చిన్న రైతుల సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రామేశ్వరం చండి అనే సంఘాన్ని రైతుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. సర్పంచి లావణ్యమాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుల ఐక్యత, వారి సంఘాల సంఘాల ఏర్పాటుకు శ్రమిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ సంస్థను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మధ్య దళారుల ప్రమేయాన్ని కల్పించకుండా రైతుల మేలు కోసం ఇటువంటి సంస్థలు ముందుకు రావడం సంతోషకరమని, తద్వారా రైతులు కూడా ఈ సహకార సంఘాలలో సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిఎం కేసీఆర్ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ తోట రాకేష్, ఉప సర్పంచి కాముని శ్రీనివాస్, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిరెడ్డి వీరారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ బానోత్ రవినాయక్, మాలోత్ మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రారంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిన్నశంకరంపేట, మార్చి 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. మండల విద్యాధికారిగా మురళీ కృష్ణ, ప్రధానోపాధ్యాయులుగా తనుశ్రీ, ఉపాధ్యాయులుగా శ్రీ హర్ష, అంజలి, జయంతి, అఖిల, అలేఖ్య, చైత్రిక, శ్రావణి, నిత్యశ్రీ, అనిల్, వరుణ్, ధనుష్, తేజ, కార్తిక్, రాకేష్, నవిన్, ప్రభాకర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు గోపాల్, లక్ష్మీ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, మార్చి2, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికిచెందిన సంద్రు పెంటయ్య కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులకు జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన 2000-2001 పదవతరగతి విద్యార్థులు బాధిత కుటుంబ సభ్యులకు రూ.50వేల గురువారం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో శ్రీధరెడ్డి, యాదగిరి, కృష్ణ ప్రసాద్, పాండు, సత్యనారాయణ, ప్రవిణ్,కృష్ణ, స్వామి,సంపత్ కుమార్, ఆంజనేయులు,రఘుపతి, మల్లేషం, రమేష్, నాగరాజులు ఉన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

వంట గ్యాస్ ధరలను పెంచినందుకు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా

కొండపాక, మార్చి 2, ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచి సామాన్య మనవుని నడ్డి విరుస్తున్నందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు గురువారం కొండపాక, కుకునూరుపల్లి మండలాల బిఆర్ఎస్ నాయకులు ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితోపాటు, ఎంపిటిసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఎంపిపి సుగుణ దుర్గయ్య, జడ్పీటిసి అనంతుల అశ్విణి ప్రశాంత్, ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు కిరణ్ కుమార్‌చారి, దశరథం, నాయకులు రమేష్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ పాల శంకర్‌తోపాటు రెండు మండలాల నాయకులు పాల్గొన్నారు.

చేపలు పట్టడానికి మత్స్యకారులకు శిక్షణ

కొండపాక, మార్చి 2, ప్రభాతవార్త : మండలంలోని మంగోల్‌లో మత్స్యకారులైన ముద్దిరాజ్‌లకు, బెస్త కులస్తులకు గురువారం చేపలు పట్టడానికి వలలు వేయడంలో శిక్షణ ఇవ్వడానికి మత్స్య శాఖ అధికారులు గ్రామనికి వచ్చినట్లు సర్పంచ్ కిరణ్ కుమార్‌చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు, బెస్త కులస్తులు చేపలు పట్టడంలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. చెరువుల్లోకి వెళ్లిన తర్వాత అనుకొని పరిస్థిల్లో ఎవైన ప్రమాదాలు సంభవిస్తే వాటి నుండి తప్పించుకోవడానికి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కర్ణాకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత

జగదేవ్‌పూర్, మార్చి 2 (ప్రభాతవార్త): మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రొయ్యల కరుణాకర్‌లు సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి విద్యార్థులను ప్రోత్సహించడానికి తమవంతు సహాయంగా క్రీడా దుస్తులు అందజేసినట్లు తెలిపారు. లక్ష్యంతో విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్లివరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

రామాయంపేట పాఠశాలల్లో డిఇవో ఆకస్మిక తనిఖీ

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 2, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలల్లో జిల్లా విద్యాధికారి రాధాకిషన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, బాలికల ప్రాథమిక పాఠశాల, బాలుర జిల్లా పరిషత్ పాఠశాల, కోమటిపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలను సందర్శించి అక్కడి విషయాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడారు. 10 వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులకు, మరియు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అంతే కాకుండా ఆయా పాఠశాలలలోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థులను పలు ప్రశ్నలు వేసారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ప్రతి పాఠశాలలోని స్థితి గతుల గురించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి నీలకంఠం, మండల నోడల్ అధికారి కె. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేడు జగదేవ్‌పూర్‌కు మంత్రి రాక

మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్, మార్చి 2 (ప్రభాతవార్త): మండలకేంద్రంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం ఫైనల్ మ్యాచ్ జరుగనుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన కెసిఆర్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి మంత్రి హరీష్‌రావు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, క్రీడాకారులు ఉన్నారు.

చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, మార్చి 2 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన తుమ్మ అయిలయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న 2002-03 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.31వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు చిన్న వయస్సులోనే మృతిచెందడం బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్య, మిత్రులు కృష్ణమూర్తి, భూమొల్ల ఎల్లయ్య, తీగుళ్ళ మురళి, గంట యాదగిరి, ఉపేందర్, గోలి నరేష్, నాదం, తిరుపతి, వేణుకుమార్, రజనీకర్‌రెడ్డి, కరుణాకర్, నవీన్, కనకస్వామి, సుధాకర్, రామచంద్రం, మహేందర్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యం

వర్గల్, మార్చి 2 (ప్రభాతవార్త): గ్రామాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం వర్గల్ మండలం శాకారం గ్రామంలో నూతనంగా అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, తెలంగాణ ఏర్పడ్డాక ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు, తదితర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సిఎం కెసిఆర్ హయాంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి జయమ్మ భీమ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పంగ శ్యామల ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

వైద్యుల నిర్లక్ష్యం వల్లే గర్భిణీ మృతి..ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

నర్సాపూర్‌లోని భార్గవి ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు తదితరులు

నర్సాపూర్, మార్చి 2, ప్రభాతవార్త: ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే నాలుగు నెలల గర్భిణీ మృతి చెందిందంటూ బంధువులు ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ఖైఠాయించి ఆందోళన చేసిన సంఘటన నర్సాపూర్‌లో గురువారం జరిగింది. సంఘటన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొడిప్యాక గ్రామానికి చెందిన గడ్డమీది సరిత(20) నాలుగు నెలల గర్భవతి. ఆమెకు కడుపు నొప్పి వస్తుందని బుధవారం నర్సాపూర్‌లోని భార్గవి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని సాయంత్రం స్వగ్రామమైన కొడిప్యాకకు వెళ్లింది అదే రోజు రాత్రి మృతురాలు సరిత తీవ్ర అస్వస్థతకుగురై ఇంట్లోనే మృతి చెందింది. దీంతో డాక్టర్ భార్గవి నిర్లక్ష్యం కారణంగానే సరిత మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తూ మృతదేహాన్ని తీసుకొచ్చి నర్సాపూర్‌లోని భార్గవి ఆసుపత్రి ఎదుట ఉంచి ఆందోళన చేశారు. సరిత మృతికి కారణమైన డాక్టర్ భార్గవిపై తగిన చర్యలు తీసుకొని మృతురాలి కుటుంభ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐలు శివకుమార్,శ్రీనివాస్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి కుటుంభానికి తగిన న్యాయం చేస్తామని నచ్చజెప్పి బంధువులు చేస్తున్న ఆందోళనను విరమింపచేసి మృతదేహాన్ని అక్కడి నుండి పంపించారు.

శ్రీచైతన్య కళాశాలను సీజ్ చేయాల్సిందే

-ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినకర్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 2 ప్రభాతవార్త: ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు కారణమైన శ్రీచైతన్య కళాశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు కారణమైన శ్రీచైతన్య కళాశాలను సీజ్ చేసి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. విద్యార్థికి న్యాయం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మాణికంఠ, పుట్ట లక్ష్మణ్ కళాశాల ఎదుట ధర్నాకుదిగడం జరిగిందని, వారిని పోలీసులు అరెస్టు చేశారన్నారు. అధ్యాపకులు, వార్డెన్ విచక్షణరహితంగా విద్యార్థులపై దాడులు చేస్తున్నారని, బయటకి చెబితే పరీక్షలు రాయనీయమని భయపెడుతున్నారన్నారు. సిఎం కెసిఆర్ ఇప్పటికైనా శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాపయ్య, నందు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెదక్, మార్చి 2 ప్రభాతవార్త: మెదక్ నియోజకవర్గంలోని 61 మంది లబ్ధిదారులకు రూ.32,24,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా హవేళిఘనపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను, 58 జీవో క్రింద ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించబడిన అసైన్‌మెంట్ పట్టాలను హవేళిఘనపూర్ గ్రామానికి చెందిన నలుగురికి అందజేశారు.

పేదలకు వరం కళ్యాణలక్ష్మీ పథకం : ఎమ్మెల్యే

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, మార్చి 2 ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మీ పథకం ఆడ పిల్లలకు వరంలాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో 39 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. పేద తల్లిదండ్రులు ఆడపిల్లల వివాహాలకు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సీనియర్ నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్.సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, సర్పంచులు సత్యనారాయణ, కుంట్ల రాములు, బూదమ్మ, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, తహశీల్దార్ చరణ్‌సింగ్, ఆర్ఐ ప్రభాకర్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, నాయకులు శంకర్‌గౌడ్, అశోక్, ఉప్పరి సాయిలు, యాకుబ్, రవీందర్, విరట్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శాలిపేటలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న రాజు

చిన్నశంకరంపేట, మార్చి 2, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. గురువారం మండల పరిధి శాలిప


మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు

బిఆర్ఎస్ పార్టీపై విషప్రచారం మానుకోండి

-బిఆర్ఎస్ నేతలు

మర్కుక్, మార్చి 2 (ప్రభాతవార్త): వారం రోజులుగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో బిజెపి నాయకులు స్ట్రీట్ కార్నర్ పేరిట బిఆర్ఎస్ పార్టీపై విషప్రచారాలు చేయడం తగదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మండలంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పకుండానే బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను వేలెత్తి చూపడం సరికాదని జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డిలు అన్నారు.గురువారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ నిర్వహిస్తున్న సమావేశాల్లో ఖాళీ కుర్చీలే తప్ప ప్రజలు లేరని, విషయం వాస్తవం కాదా, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ ఫలాలు బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అమలవుతున్నాయా అని తెలుసుకొని మాట్లాడాలని ఆరోపించారు. మర్కుక్‌ను ప్రత్యేక మండలాన్ని ఏర్పాటుచేసిన ఘనత కెసిఆర్‌ది కాదా, మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది వాస్తవం కాదా, మండలంలో కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు మండల బిజెపి నాయకులు సిద్ధమా, పేద ప్రజల పక్షాన నిలబడాలంటే మీరు ముందుగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధర్నా చేస్తే మంచిది, పేద ప్రజలను దోచి పెద్దలకు పెడుతున్న మోడి నాయకత్వంలో పనిచేస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న కెసిఆర్‌పై ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేదిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్యముదిరాజ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు, సర్పంచ్‌లు భాస్కర్, స్వరూపమల్లేశం, గాయత్రిబాల్‌నర్సయ్య, ములుగు ప్యాక్స్ డైరెక్టర్ కుమ్మరి యాదగిరి, నాయకులు తుమ్మల కనకయ్య, దామరకుంట మహేష్, ఆంజనేయులు, కృష్ణ, సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.

ఊరు మనదిరా సభను విజయవంతం చేయాలి

ఊరు మనదిరా వాల్ పోస్టర్ అవిష్కరణ చేస్తున్న దృశ్యం

కొండపాక, మార్చి 2, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారులను, కవులను, కళాకారులను గౌరవించుకొవాల్సిన అవసరం ఎంతైన ఉందని కల్లు గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ అంబటి బాల్ చందర్, సి టూ తెలంగాణ న్యూస్ చానల్ సబ్ ఎడిటర్ వెంకటరమణ అన్నారు. గురువారం కొండపాక రామాలయం వద్ద ఊరు మనదిరా అనే వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. మంచిర్యాల జిల్లా బెల్లపల్లిలో ఈ నెల 5న జరగబోయే ఊరు మనదిరా అనే సభను విజయవంతం చేయాలని కోరారు. గూడ అంజన్న రాసిన ఊరు మనదిరా అనే పాట ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరిచిందన్నారు. మలి దశ ఉద్యమంలో కుడా ఆయన రాసిన పాటలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో కొడకండ్ల కనకరాజు గౌడ్, తిప్పారం హరీష్‌గౌడ్, దుంపలపల్లి భాను ప్రకాష్, సంతోష్ కుమార్ గుప్తా, దుంపలపల్లి శ్రావణ్ కుమార్, కొమ్ము భాను, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శిగా విజయలక్ష్మిపండిట్

తాండూరు, మార్చి 2, ప్రభాతవార్త :

సిపిఐ పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శిగా విజయలక్ష్మిపండిత్‌ను నియ మించారు. గురువారం హైదరాబాద్‌లోని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాల యంలో వికారాబాద్ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ క్రియాశీలక నాయకురాలు విజయలక్ష్మి పండిత్‌ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్ జిల్లాలో ప్రజా సమస్యలపై అవిశ్రాతంగా ఆమే పోరాటం చేస్తుంటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజా ఉద్యమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు బాలమల్లేష్, సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

- ఐదుగురిపై కేసు, రూ. 4690 స్వాధీనం

తాండూరు, మార్చి 2, ప్రభాతవార్త :

పేకాట శిబిరంపై దాడిచేసి 5మందిని అదుపులోకి తీసుకోని రూ. 4690 స్వాదీనంచేసుకోవడం జరిగిందని సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి పట్టణంలోని గ్యాస్ గోదాం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి రైడ్ చేయడం జరిగిందని వివరించారు. ఈ క్రమంలో అక్కడ పేకా డుతున్న శ్రీనివాస్, జై, పవన్, మహేష్, షామోదిద్దన్‌లను అదుపులోకి తీసుకోని వారి వద్ద ఉన్న రూ. 4690 స్వాదీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. 5మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు.

నార్సింగ్ శ్రీచైతన్య కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

చేవెళ్ల మార్చి 2,ప్రభాతవార్త

నార్సింగ్ శ్రీచైతన్య కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు.గురువారం కార్పోరేట్ విద్యసంస్థలను రద్దు చేయాలని కోరుతూ చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో అందోళన చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రా పాలకు విద్యాసంస్థలను మూసి వెస్తామని చేప్పిన సిఎం కెసిఆర్ అధికారంలోకి రాగానే పట్టించుకోవడంలేదన్నారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు ఫీజుల దోపిడికిపాల్పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. విద్యార్థులను చదువుల పెరుతో మానసిక వత్తిడికి గురిచేస్తుందన్నారు. కాళాశాల యాజామాన్యం వెదింపులు ఎక్కువ కావడంతోనే విద్యార్థులు అత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు. విద్యార్థులు చనిపోతున్న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి స్పందించకపోవడం విడ్డురంగా ఉందన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు ఏసు, విగ్నేష్, సోను కవిత, రమ్మ, వ్రావణీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

తలకొండపల్లి మార్చి 2,ప్రభాతవార్త :

రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం,కేంద్రంలోని ప్రభుత్వాలు ప్రజలకు అవసరమగు అన్నివస్తువుల ధరలు పెంచి పేదల నడ్డివిరుస్తున్నారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీచంద్‌రెడ్డి అన్నారు. గురువారం తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంసీనియర్ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజల మధ్యన చిచ్చు పెడుంతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచ ప్రజలను మోసానికి గురి చేస్తు కాలం గడుపుతున్నారని అన్నారు.అనంతరం లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,అంజయ్య గుప్తా,మోహన్ రెడ్డి,అజీమ్,దశరథం,తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్‌తోనే ప్రజలకు బంగారు భవిష్యతు

వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కోట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉందని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. గురువారం బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో ప్రతి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. వికారాబాద్ నియోజక వర్గంలో రూ.235 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుం దన్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తు న్నామని రాబోయే రోజుల్లో అన్ని అభివృద్ధి పనులు చేసి చూపి స్తామన్నారు. మరోసారి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి మన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంను బల పరిచి దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ. వికారాబా ద్‌కు మరోసారి కాబోయే ఎమ్మెల్యే మెతుకు అనంద్ అని అయన అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత ఒక బిఆర్ఎస్ పార్టీకే దుక్కుతుందని అభివృద్ధి సంక్షేమాల నిలువెత్తు నిజస్వరూప తెలంగాణను అవిష్కరించిన కేసీఆర్ వెంటే మనమంతా ఉండాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంను బలపరిచి దేశ రాజకీయాల్లో క్రీయశీలక పాత్ర పోషిం చాలన్నారు. మన ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం రైతుబంధు,దళితుల కోసం దళితబంధు, పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాములుయాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌గౌడ్, మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి, యాచారం సర్పంచు బ ల్వంత్‌రెడ్డి, శరణరెడ్డి, అంతిరెడ్డి, బంట్వారం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బంట్వారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్

గడపగడపకు కాంగ్రెస్ ..గుండె గుండెకు కాంగ్రెస్

తాండూరు టౌన్‌లో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర

తాండూరు టౌన్ మార్చి2,ప్రభాతవార్త :

భావి భారత ప్రధాని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, ఏఐసిసి మెంబర్ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు తాండూరు ఇంచార్జీ ఎం. రమేష్ మహారాజు కార్యకర్తలతో కలిసి హాత్ సే హాత్ జోడో యాత్రను తాండూరు టౌన్‌లోని 13వ వార్డులలో కొనసాగిస్తూ..ప్రజలతో మమేకమైన చేయి చేయి కలుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ వాదాన్ని వినిపిస్తూ యాత్రను సాగించారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని ,కరెంటు బిల్లులు మోత మోదుతుందని,సిలిండర్ ధర ఆకాశానంటిందని ,నిత్యవసర సరుకులు అందడం లేదని,పంటకు గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ గోడును రమేష్ మహారాజ్‌తో వెల్లిబుచ్చారు.ఈ సందర్భంగా రమేష్ మహారాజ్ మాట్లాడుతూ....రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.కావున కాంగ్రెస్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు.

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రమేష్ మహారాజ్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ..గత కొద్దిరోజు లుగా గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని తకుతున్నాయని పెట్రోల్,నిత్యవసర ధరల మంటతో నిరుపేద ప్రజలు అల్లాడుతున్నారని ఇప్పుడు మళ్లీ గ్యాస్‌పై 50 రూపాయలను పెంచి నిరుపేదల జీవితాలతో చెల్లగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు.పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.యాత్రలో పాల్గొన్న వారు పిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్,బషీరాబాద్ మాజీ జడ్పిటిసి ఎం.రాకేష్, ఉత్తమ్ చంద్,జనార్దన్ రెడ్డి,నర్సింలు, నర్సి రెడ్డి, తాండూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలీమ్,తాండూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాబిబ్ లాలా, తాండూరు టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ కాజా,రియాజుద్దీన్,కాంగ్రెస్ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు బషారత్,మాజీ కౌన్సిలర్ వడ్డే శ్రీనివాస్ ,పి బసవరాజ్,సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్,హబీబ్ ,బంటు వేణు, కాలేద్ సైసుల్లా స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ బాతుల వెంకటేష్,బాతుల భీమ్ శంకర్,రాము నాయక్,కౌన్సిలర్ బాతుల నాగు,జలాల్,సమాద్,కయ్యం పాషా సయ్యద్ నవాజ్,రాము,మహమ్మద్,అశోక్,వేణు,నవీన్,అశోక్ రెడ్డి,అబ్దుల్ మతిన్,అడ్వకేట్ భీము,రామలింగం,మైనార్టీ నాయకులు కాలేద్,రియాజ్, కాంగ్రెస్ నాయకులు బలరాం,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మంజూరు చేసిన శ్మశానవాటికను సద్వినియోగం చేసుకోవాలి

-దామరిగిద్దలో దళితుల ఇండ్ల మధ్యగల శ్మశానవాటికను పరిశీలిస్తాం

-సామారస్యంగా శ్మశాన వాటిక స్థలం సమస్యను పరిష్కరించుకోవాలి

-దామరిగిద్ద గ్రామ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా వెల్లడి

చేవెళ్ల మార్చి 2,ప్రభాతవార్త

ఒకే..గ్రామం...ఒకే..స్మశానం అనే నినాదంతో ప్రభుత్వం మంజూరు చేసిన స్మశాన వాటికను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని దామరిగిద్ద గ్రామ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సూచించారు.గురువారం చేవెళ్లలో విలేకరుల సమావేవంలో దామరిగిద్ద గ్రామ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ ...గతంలో దామరిగిద్ద గ్రామం చిన్నగా ఉండేదని,ప్రస్తుతం గ్రామం కూడ పెద్దగా విస్తరిస్తుందన్నారు. రోజు రోజుకు గ్రామం అభివృద్ధి చేందుతున్న తరుణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామానికి స్మశానవాటికను మంజూరు చేసిందన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన స్మశాన వాటిక పనులు పూర్తి చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కుల,మతాలకు ఆతీతంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్మశానవాటికను ఉపయోగించుకోవాలన్నారు. కాని కొందరు పాత స్మశానవాటికను ఉపయోగించుకుంటామని పట్టుబట్టడం సరికాదన్నారు. దళితుల కాలనీకి పక్కననే గతంలోస్మశాన వాటిక ఉందని, ప్రస్తుతం నూతనంగా స్మశానవాటికను ఊరికి దూరంగా నిర్మించడం జరిగిందన్నారు.ప్రభుత్వం సర్వేనంబర్ 153లో స్మశానవాటికకు 2 ఎకరాలను భూమిని కేటాయించిందని,గ్రామస్తులందరు నూతనంగా నిర్మించిన స్మశాన వాటికలో మాత్రమే శవాలను పూడ్చిపెట్టాలన్నారు. దళితవాడకు అనుకుని ఉన్న స్మశానవాటికలో ఎవరు కూడ శవాలను పూడ్చిపెట్టకూడదని,దళితుల ఇండ్ల మధ్యనగల స్మశానవాటిక స్థలంను గ్రామ పంచాయతీ సభ్యులు పరిశిలించి ఎం చేయాలో తీర్మాణం చేస్తామని, ఇండ్ల మధ్యన స్మశానంను తొలగించాని దళితులందరు వినతి పత్రంను సమర్పించారని, మరి కోందరు స్మశాన వాటికను కబ్జా చేస్తున్నారని పిర్యాదు చేస్తున్నారన్నారు. గ్రామంలోని ప్రజలు ఇరు వర్గాలుగా విడిపోయి గోడవలు పెట్టుకోవద్దని, గ్రామంలో కుర్చుని సామారస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు

కొందుర్గు, మార్చి 2, (ప్రభాతవార్త) : కళ్యాణ దర్గా బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కోరారు. గురువారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామ శివారులో జరుగుతున్న కళ్యాణ దర్గా బాబా ఉర్సూ ఉత్సహాలలో ఆయన పాల్గొని దర్గాపై దట్టీలు కప్పి చద్దరు గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొందుర్గుతో పాటు షాబాద్ మండల ప్రజలు కులమతాలకు ఆతీతంగా ఉర్సూలో పాల్గొని బాబాను దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకోవటము అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఇద్రీస్, విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, సర్పంచులు వెలువర్తి పవిత్రాదేవి, ఆదిల క్ష్మీ, నర్సింహ్మారెడ్డి, రాంరెడ్డి, నాయకులు వి.మోహన్‌రెడ్డి, గోపాల్, దర్గా రాంచందర్ రెడ్డి నర్సింలు, శ్రీకాంత్‌గౌడ్, చెన్నారెడ్డి, రఫీక్, మల్లేష్, సాధిక్, గొల్ల యాదయ్య,టైలర్ వెంకటయ్య, కృష్ణ, హాలీమ్, మజీద్, ఇబ్రహీం పాల్గొన్నారు.

ఘనంగా ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కొడంగల్‌లో పార్టీ జెంధాను అవిష్కరిస్తున్న నాయకులు

కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త

ఎంఐఎం పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఆ పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పార్టీ కార్యాలయ ప్రాంగణంలో పార్టీ జెంధాను అవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీ అనేక పోరాటాలు చేస్తు ప్రజల పక్షాన నిలుస్తున్నదని చెప్పుకొచ్చారు.ఎంపీ అసదోద్దిన్,ఎమ్మెల్యే అక్బరోద్దిన్‌ల నేతృత్వంలో దేశ వ్యాప్తంగా పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.దేశంలో ముస్లింలపై అణిచివేత కోసం దాడులు జరుగుతున్నాయని,కొందరు నాయకులు తాము వచ్చిన తరువాత అభివృద్ధి జరిగిందని చెప్పడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు. స్వాతంత్రంకు పూర్వమే కొడంగల్‌కు గొప్ప పేరు ఉందని గుర్తు చేశారు.వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం సత్తా చాటుతామని అన్నారు.కార్యక్రమంలో నాయకులు ముర్తుజ,షేక్ అజార్,సయ్యద్ ముస్తాఫా,ఎండీ,రఫీ,ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన సిలెండర్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త

పెరిగిన సిలెండర్ ధరలకు నిరసనగా శుక్రవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,నవాజోద్దిన్,అమీర్‌ఖాన్‌లు తెలిపారు.గురువారం వారు విలేకరులతో మాట్లాడుతు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తరుచు సిలెండర్ ధరలను పెంచుతు సామాన్య,మధ్య తరగతి ప్రజలపై పెనుభారం మోపుతుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టనున్న ధర్నాకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరుకానున్నారని,ఇందుకుగాను కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల తదితర మండలాల నుంచి ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఘన సన్మానం

కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా విధుల్లో చేరిన క్రాంతి కుమార్ గురువారం కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని రావులపల్లిలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయనకు కొడంగల్ మెడికల్ అసోసియోషన్ ఆధ్వర్యంలో శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పట్టణంలోని రాఠవేంద్ర ఫంక్షన్‌హాల్‌ల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొనడంతో మెడికల్ అసోసియోషన్ అద్వర్యంలో సన్మానించారు.కార్యక్రమంలో మెడికల్ అసోసియోషన్ జిల్లా ఈసీ సభ్యులు దాసప్పయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఎల్.శ్రీకిషన్‌రావు, విద్యాసాగర్,పురుషోత్తం,జగదీష్,అశోక్,ప్రభాకర్‌రావు,శ్రీనివాస్‌రెడ్డి,బస్వరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను సన్మానిస్తున్న అసోసియోషన్ సభ్యులు

శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

పరిగి మార్చి2,ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ భక్తిశద్ధలను అలమర్చుకోవాలని పలువురు పేర్కొన్నారు. గురువారం పరిగి పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానం 36వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండోవ రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజ, స్థానిక శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి సతిమణి ప్రతిమ రెడ్డి,కొప్పుల అనిల్ రెడ్డి కొప్పుల దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో చండియాగం జరిపించారు.ఈ యాగంలో పరిగి మహిళలు నియోజకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

వికారాబాద్, మార్చి 02, ప్రభాతవార్త:

ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్త గట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా శేరి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా దుద్యాల వెంకటయ్య ముదిరాజ్ ల ఎన్నుకుని, వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నాతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, జిల్లాలో ముదిరాజ్ ల అభివృద్ధి కోసం, రిజర్వేషన్ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అన్ని మండలాల్లో కమిటీలు వేసి, విద్య ఉద్యోగ సాధికారత కోసం పని చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.వెంకటయ్య, ఎస్.మొగులయ్య, జీ.కిష్టయ్య,ఎస్.విజయకుమార్, కే.శ్రీశైలం, డి.వెంకటయ్య, గుడాల వెంకటయ్య. కే.రామకృష్ణ, దనేశ్వర్, అర్.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కాళకల్‌కు నూతన బస్సు

మేడ్చల్ బస్ డిపోలో కాళకల్ బస్సును ప్రారంభించిన డిఎం సుధాకర్

మేడ్చల్, మార్చి 2. ప్రభాతవార్త ః

ప్రజలు, విద్యార్థుల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలంలోని కాళకల్ గ్రామానికి మేడ్చల్ డిపో నుంచి గురువారం నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. మేడ్చల్ నుండి ఉదయం 7.45 కు, సాయంత్రం 4.40 కి, అదే విదంగా కాళకల్ నుండి ఉదయం 8.15కు, సాయంత్రం 5.10కి బస్సులు నడుస్తాయని మేడ్చల్ బస్ డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ సౌకర్

హుసెళ్లిలో 9 నుంచి క్రికెట్ టోర్నమెంట్

ఎంట్రీ ఫీజులకు 8 చివరి తేది

న్యాల్‌కల్, మార్చి 2, ప్రభాతవార్త: మండలంలోని హుసెళ్లి గ్రామంలో ఈ నెల 9వ తారీఖు నుంచి క్రికెట్ టొర్నమెంట్ నిర్వహించనున్నట్లు టోర్నీ మేనేజ్‌మెంట్ బాధ్యులు బబ్లు, దశరథ్, రజిని, నాని, నిర్వాహకులు అవినాష్, సతీష్‌కుమార్, దమ్‌సాపూర్ జై బీంలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రికెట్ టీంలు ఈ నెల 8వ తేదీ వరకు 1100 రూపాయల ఎంట్రి ఫీజులు చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజులు చెల్లించుకున్న టీం తలపడే పోటీల కోసం 8న సాయంత్రం డ్రా తీస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు కొనసాగుతాయన్నారు. ప్రతి మ్యాచ్ 10 ఓవర్లతో ఆట సాగుతుందన్నారు. క్రీడాకారులు తమ ఆదార్‌కార్డులతో పోటీలకు చేరుకోవాలన్నారు. టోర్నీ విజేత జట్టుకు 30వేల రూపాయలతో పాటు కప్పు, రన్నర్ జట్టుకు 15వేల రూపాయలతో పాటు కప్పు, మ్యాన్ ఆఫ్ ద సీరిస్, బెస్ట్ బ్యాటమెన్, బెస్ట్ బౌలర్‌లను గురించి బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. టొర్నమెంట్ పూర్తి వివరాలకు 7569 914247, 7013325371, 9014444028, 8247853330లను సంప్రదించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

దత్తగిరిలో గోడ పత్రిక ఆవిష్కరణ

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న టిపిసిసి నేత నరోత్తం

ఝరాసంగం, మార్చి 2, ప్రభాతవార్త: మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని ఆద్యాత్మిక కేంద్రం దత్తగిరి ఆశ్రమంలో గురువారం టిపిసిసి నాయకులు వై నరోత్తం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 3వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమాలను పురష్కరించి ఆశ్రమంలో గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆశ్రమ పీఠాదిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వరగిరి మహారాజ్, గ్రామ మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు నబి పటేల్, అప్పారావు పాటిల్, శ్రీకాంత్, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మొదలైన కరెంట్ కష్టాలు..

-తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇంచార్జి ఆశప్ప

న్యాల్‌కల్/ఝరాసంగం, మార్చి 2, ప్రభాతవార్త: ఇంకా ఎండాకాలం మొదలు కాకమునుపే కరెంటు కష్టాలు మొదలయ్యాయని తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇంచార్జి ఆశప్ప మొగుడంపల్లి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్, ఝరాసంగం మండలంలోని ఎల్గోయి గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశప్ప మాట్లాడుతూ శాసన సభ సాక్షిగా భారత దేశంలో ఒక్క తెలంగాణలోనే రైతులకు రౌండ్‌ద క్లాక్‌గా (24 గంటలు) నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని, సమావేశాల్లో మంత్రులు శాసన సభ్యులు ప్రకటిస్తున్నా అమలులో సాధ్యం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి తెలంగాణలో ఉందని విచారం వ్యక్తం చేశారు. సాగు నీరు అందక రైతులు ఆరుగాలం కష్టించి పండిస్తున్న పంటలు ఎండుముఖం పడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం మాటలను కట్టబెట్టి ఇప్పటినుంచైనా రైతులకు నిరంతం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఆశప్ప డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, రైతులు గోపాల్‌రెడ్డి, నరసింహులు యాదవ్, మక్బూల్, యూనిస్, ప్రేమ్‌కుమార్, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాదయాత్ర పల్లకి సేవ ప్రారంభం

ఝరాసంగం, మార్చి 2, ప్రభాతవార్త: శ్రీ దత్తగిరి మహారాజ్ (పెద్దప్ప) వార్షిక అమరతిథి సందర్భాన్ని పురష్కరించుకుని గత 43సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమం ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. దత్తగిరి మహారాజ్ 44వ వార్షిక అమర తిథిని పురష్కరించుకుని ఈ నెల 3వ తేదీ నుంచి నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలంలోని బెల్లాపూర్ ఆశ్రమం నుంచి జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ ఆశ్రమం వరకు పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలి

-మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

అక్కన్నపేట,మార్చి2,ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి,ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డిలు అన్నారు.గురువారం రోజున అక్కన్నపేట మండలం లోని అంతకపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సతీ ష్‌కుమార్‌పై ఛార్జీషీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడం లేకపోగా ఏఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు.నియోజకవర్గ కేంద్రంలో సమీకృత భవనాలు నిర్మిస్తామని ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు. నియోజకవర్గంలో ఎంపిక చేసిన 1400 మంది లబ్దిదారులకు గానుకమిషన్లు ఇచ్చిన 480 మందికి మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ లో 491మందికి గాను 291 మందికే పంపిణీ చేశారన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మించిన చెక్‌డ్యాంలు నిర్మాణం నాసిరకంగా జరిగిందని ఆయా కాంట్రాక్టర్ల నుండి ఎమ్మెల్యే కమీషన్లు తీసుకున్నట్లు ఆరోపనలు ఉన్నాయన్నారు.సంక్షేమ పథకాల కోసం ఎమ్మెల్యే సన్నిహితుడు సైదాపూర్ సర్పంచ్ దగ్గరకు మహిళలు వెల్తే వారిని తాను వేదింపులకు గురి చేస్తున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో 120 మంది బాదితులకు ఇప్పటి వరకు పరిహారం అందించలేదని వారు కమీషన్లు ఇచ్చేటట్లు లేరని పరిహారం ఇవ్వకుండా అడ్డుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య పాల్గొన్నారు.

ఏడబ్ల్యూఎస్ లిఫ్ట్ కార్యక్రమం ప్రారంభం

ఏడబ్ల్యూఎస్ సంస్థ చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలు తమ డివిటల్ ప్రయాణాలను ప్రారంభించేందుకు వ్యయఆదాయలనుసాధించేందుకు వీలుగా ఏడబ్ల్యూఎస్ లిఫ్ట్ కార్యక్రమాన్ని ప్రారభించింది. ఈ సందర్భగా ఏడబ్ల్యూఎస్ ఇండియా అండ్ సౌత్ ఆసియా కమర్షియల్ బిజినెస్ ప్రెసిడెంట్ పునీత్ ఛందోక్ మాట్లాడుతూ తమ ఎస్ఎంబీ కస్లమర్లు తమ ఉత్పాదకతను పెంపొందించడానికి కస్టమర్ సముపార్జనను పెంపొందించేందుకు కొత్త మార్కెట్లకు వ్యాపారాలను విస్తరించడానికి కౌడ్‌నుఉపయోగించడం ద్వారా ఇప్పటికే వ్యాపార ఫలితాలు చూస్తున్నారన్నారు.

కోహీర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ధర్నాలో కట్టెల పొయ్యిపై చాయ్‌చేస్తూ నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

పాలమాకుల రోడ్డుపై ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

గ్యాస్ ధర పెంపుతో సామాన్యులపై భారం

కేంద్రం తీరుపై ఎమ్మెల్యేల నిరసన

జహీరాబాద్(కోహీర్), మార్చి2, ప్రభాతవార్త: వంట గ్యాస్ ధర పెంపుతో సామాన్యలపై భారం పడిందని కేంద్ర ప్రభుత్వ భారతీయ జనతా పార్టీ తీరుపై ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు గురువారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది వరకు ఆకాశానికి అంటిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజలు సతమతమవుతుంటే పుండు మీద కారం చట్టిన చందంగా మరో మారు గ్యాస్ ధర పెంచడంతో ప్రజల నడ్డి విరిగినట్లయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు 4వందల ధర ఉన్న గ్యాస్ ఇప్పుడు ఏకంగా 12వందల రూపాయలకు చేరుకుంది ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండన చేశారు. బిఆర్ఎస్ కోహీర్ మండల అధ్యక్షులు నర్సింలుయాదవ్, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ రామకృష్ణరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జెరవి కిరణ్, ఎంపిటిసి సభ్యులు నగరి గారి అనిత సంపత్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజావేద్, రమేష్, రాజశేఖర్, తారాబాయి, సుశీలబాయి, కలీమ్, సుభాష్‌రెడ్డి, ఇజ్రాయిల్ బాబి, సందీప్, సత్యం ముదిరాజ్, దినాకర్, అజర్, సురేష్, జావేద్, సావుద్, జలీల్, గణేష్ రెడ్డి, సలీం, అఖీల్, ఫైసల్, అన్సర్, వాజీద్, యూసుఫ్ పటేల్, ఫీర్‌దస్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వం

నారాయణఖేడ్, మార్చి 2 ప్రభాతవార్త: కేంద్రంలో మోడీ సర్కారు రోజు రోజుకూ నిత్య వసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలనడ్డి విరుస్తుందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నరేంద్ర మోడి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలకు నిరసనగా గురువారం ఖేడ్ లో రాజీవ్‌గాంధీ చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వంపెంచుతూ సామాన్య ప్రజలపై అనేక భారం మోపుతున్నారన్నారు. ఖేడ్ మున్సిపల్ చైర్మన్ రుబినా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జీ, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ అధ్యక్షురాలు చాందీబాయి, నారాయణఖేడ్ మండల భారాస అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నగేష్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహన్ పాల్గొన్నారు.

పాలమాకులలో బిఆర్ఎస్ అందోళన

నంగునూర్, మార్చి 2, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలకు భారం మోపిందని నిరసన వ్యక్తం చేస్తూ మండల బిఆర్ఎస్ అధ్వర్యంలో మండల పరిధిలోని పాలమాకుల రోడ్డుపై అందోళన నిర్వహించారు. సామాన్య ప్రజలపై భారం పడేలా గ్యాస్ ధరలు పెంచడం సరికాదన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించా లన్నారు. ప్రధాని మోడీ వైఖరితో పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఉపాధ్యాయులకు సూచిస్తున్న దృశ్యం

ఎమ్మెల్సీ అభ్యర్థి కేశవరెడ్డికి మద్దతు పలుకుదాం

జహీరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రంచెన్న కేశవరెడ్డికి ఓటు హక్కు ఉన్న ప్రతి ఉపాధ్యాయులు మద్దతు పలకాలని వినతి చేస్తూ గురువారం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని 6 మండలాల్లో విధులు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులు పిఆర్‌టియు మద్దతులో పోటీలో ఉన్న కేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యాత ఓటుతో మద్దతు పలకాలని వినతి చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధవ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మదన్, గోపాల్, టిఆర్‌టియు జహీరాబాద్ అధ్యక్షులు తులసిరామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, నాయకులు రత్నయ్య, నాగిశెట్టి, విఠల్, చిట్టి బాబు, సురేందర్, మన్మధ కిశోర్, దేవిసింగ్ చవాన్, నర్సయ్య, డి శ్రీనివాస్, అనిత, రేణుక దేవి, నాగయ్య స్వామి, ఐజాక్, శ్రీధర్ నాథ్, రమేష్‌బాబు, రమాకాంత్, వేణుగోపాల్, శంకర్, వేణుకుమార్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటి 10లక్షలతో అభివృద్ధి పనులు

-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

పీచెరాగడిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్(కోహీర్), మార్చి 2, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని సిద్దపూర్ తండా, పిచెరాగడి తండా, కోహీర్ మేజర్ గ్రామ పంచాయితీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. 20లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో పాటు గ్రామ పంచాయితీ భవనం, 902 లక్షల ఉపాధి హామి నిధులతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పల్లె అభివృద్ధితో దూసుకుపోయేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పనులు చేపడుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో అరుదైన శాస్త్రచికిత్స



కడుపులో నుంచి తీసిన అతిపెద్ద రాయి దృశ్యం

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేటలోని లోహిత్ సాయి హాస్పటల్‌లో బుధ వారం రోజున అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించారు. చేర్యాల మండల కేంద్రానికి చెందిన రాకేష్ 28 గత కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాదపడుతూ ఆర్థిక ఇబ్బం దులతో ఆపరేషన్ చేయించుకోలేకపోతున్నానని లోహిత్ సాయి ఆసు పత్రి డాక్టర్ భాస్కర్‌ను కలవగా ప్రత్యేక చొరవ తీసుకున్న ఆయన తక్కువ ఖర్చులోనే రక్త పరీక్షలతో పాటు స్కానింగ్‌లు నిర్వహించి మూత్రాశయంలో అతిపెద్ద రాయి ఉన్నట్లు గమనించారు.ఈ రాయిని ఆసుపత్రిలోనే ఆపరేషన్ చేసి తొలగిం చారు. ఈ సందర్భంగా డా క్టర్ భాస్కర్ మాట్లా డుతూ ప్రతీ ఒక్కరు కడుపులో నొప్పి వచ్చి నప్పుడు కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదిం చాలన్నారు. ఆపరేషన్ చేసిన వారిలో డాక్టర్ భాస్కర్,,డా దీపక్,డా రణదీర్, అభిషేక్,డా సురేష్‌రెడ్డి,ఆపరేషన్ టెక్నిషియన్లు స్వామి, సురేష్,రాజు, శ్రీహరి,సిద్దులు, శ్రీకాంత్,మేఘన,అక్షయ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా బిజెపి సంబరాలు

చిన్నశంకరంపేట, మార్చి2, ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పరిపాలనకు నిదర్శనంగా త్రిపుర, నాగాలాండ్‌లో జరిగిన ఎన్నికలలో బాజాపావిజయడంఖా మోగించిందని భాజాపా మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద త్రిపుర,నాగాలాండ్‌లో జరిగిన ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో సైతం భాజా పా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మిఠాయిలను తినిపించుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌కుమార్, ధశరథం, మంజూల,రాజు, సయ్యద్, శంకర్, భూపాల్,వనం నర్సింలు, గంగాధర్, కుమార్, శ్రీనివాస్, మెడి శ్రీనివాస్, ప్రవిణ్, నరేష్,బాలమణి,ప్రమిల, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20 రోజుల మల్లన్న ఆదాయం కోటిపైనే..

కొమురవెల్లి, మార్చి 2, ప్రభాతవార్త : కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలోని హుండీలను గురువారం లెక్కించారు. 20 రోజులకు గానూ స్వామి వారి హుండీలు లెక్కించగా రూ. కోటిపైనే అదాయం వచ్చిందని అలయవర్గాలు తెలిపాయి. అలాగే బంగారు 139 గ్రాములు, వెండి 9.500 గ్రాములు, బియ్యం 2950 కిలోలు, విదేశీ నోట్లు 31 వచ్చినట్లు తెలిపారు.ఈవో బాలా జీ, పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, అలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్,పాల్గొన్నారు.

హుండీలు లెక్కిస్తున్న దృశ్యం

విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న న్యాయమూర్తి దృశ్యం

కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ

విద్యార్థులతో న్యాయమూర్తి సహపంక్తి భోజనం

సంగారెడ్డి టౌన్, మార్చి 2, ప్రభాతవార్త: జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భబగా బాలికలకు న్యాయసేవలపై అవగాహన కల్పించారు. పిఎసిఎస్‌ఓ, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య విహాల చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హన్మంత్‌రావు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలపై దృష్టిని సారించి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు క్రమ శిక్షణతో విద్యను ఆర్జించాలన్నారు. పాఠశాల పరిసరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలిసి న్యాయమూర్తి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల అధికారి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఐ ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆవిర్భావదినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న దృశ్యం

సదాశివపేట, మార్చి 2, ప్రభాతవార్త:

సదాశివపేట పట్టణంలోని ఎఐ ఎంఐఎం పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ 65వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ గౌస్ పాషా మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావించినప్పటి నుండి అంచలంచలుగా అభివృద్ధి చెందిదన్నారు. జాతీయ స్థాయిలో పోటీ చేయడం జరుగుతుందన్నారు. పార్టీ యొక్క ముఖ్య సిద్దాంతం పీడితుల హక్కులను కాపాడేందుకు, రాజకీయంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడటం ముఖ్య ఉద్దేశమన్నారు. కులమతాలకు అతీతంగా పార్టీ అందరి పక్షాన అందరి హక్కుల కొరకు ఆహర్నిశలు ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పార్టీని బలోపేతం చేయుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుద్దుస్, ఆర్షద్, అబ్దుల్ రహిమ్, హుస్సేన్, జలీల్‌సాబ్, జహంగీర్, రియాజ్, రిజ్వాన్, సిరాజ్, మౌసిన్, ఆలీమ్, కుర్షిద్, రియాజ్‌భాయ్, సాజిద్, మోయిజ్‌పటేల్ పాల్గొన్నారు.

ఈనెల 8న 5కే రన్ పోటీలు : సీపీ

5కే రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీ, పోలీసు అధికారులు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

అంతర్జాతీయ మహాళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8న సిద్దిపేట పోలీసుశాఖ అధ్వర్యంలో 5కే రన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీపీ ఎన్.శ్వేత తెలిపారు. గురువారం తన కార్యాలయంలో 5కే రన్‌కు సంధించిన వాల్‌పోస్టర్‌ను అమె ఆవిష్కరించి మాట్లాడారు. పోటీలలో అస్తిక గల యువతి, యువకులు పాల్గొనాలన్నారు. విజేతలకు వేర్వేరుగా అయా విభాగాల్లో నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. 5కే రన్ పోటీలు 8న ఉదయం 6 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వద్ద ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండు చేరుకొని తిరిగి అదే రూట్లో డిగ్రీ కాలేజీ వద్ద ముగిస్తుందన్నారు.5కే రన్ పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి రూ. 10 వేలు, ద్వితీయ రూ.7,500లు, తృతీయ రూ. 5 వేల నగదు విజేతలకు అందించడం జరుగుతుందన్నారు. 5కే రన్ మహిళలకు సైతం పై విధంగా నగదు అందించడం జరుగుతుందన్నారు. అసక్తిగల యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్ యక్రమంలో డీసీపీ అడ్మిన్ స ందెపొగు మహేందర్, టూ టౌన్ సీఐ రవికుమార్, త్రీ టౌన్ సీఐ భానుప్రకాష్, ఎస్బీ సీఐ రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌడలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు రావాలి

దుబ్బాక, మార్చి2 , ప్రభాతవార్త:

అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని తాళ్ళపల్లి గ్రామంలో యాదవుల కులదైవమైన చౌడలమ్మ విగ్రహా ప్రతిష్టపన కార్యక్రమం ఈ నెల 9 నుండి 15 నిర్వహించ బడుతుందన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయంలో మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డిని గ్రామ యాదవ సంఘం సభ్యులు బి. దేవరాజు, గోద స్వామి, గోద శ్రీశైలం, నిమ్మ ల శ్రీశైలం, గోద దేవయ్యలు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న మైనార్టీ ముస్లిం నాయకుల దృశ్యం

జహీరాబాద్‌లో ఘనంగా ముస్లిమీన్ దినోత్సవం

జహీరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త: ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తేహాద్ ముస్లిమీన్ 65వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం పట్టణంలోని ఆయా వార్డులలో జండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. అతిథి గృహం వద్ద ముస్లిమీన్ అధ్యక్షులు మహమ్మద్ అత్తర్ ఆహ్మద్, శాంతినగర్, రాంనగర్, గాంధీ నగర్‌లలో జండాలను బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మజ్లిస్ పార్టీ ప్రజల కోసం చేసే మంచి పనుల వివరాలను గుర్తు చేశారు. ముస్లింల ఎస్ఆర్‌సి-సిఏఏ సమస్య, ట్రిపుల్ తలాక్, రిజర్వేషన్, ఎస్సి,ఎస్టీ,ర బిసి, మైనార్టీల సమస్యలను అటు పార్లమెంట్‌లో కాని, ఇటు శాసన సభలో కేవలం అసద్‌ఉద్దీన్ ఓవైసి, అక్బర్ ఉద్దీన్ ఓవైసిలు మాత్రమే ప్రస్తావిస్తారని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ అజ్మత్ పాషా, సంయుక్త కార్యదర్శులు ముహియుద్దీన్ ఘోరీ, అమర్ బిన్ అబ్దుల్లా, హిసామ్, షోయెల్, మహమ్మద్ అయూబ్, సయ్యద్ రషీద్, ముహమ్మద్ ముజీబ్, అబ్దుల్ రహీమ్, సయ్యద్ ముహసిన్, అక్బర్, ముహమ్మద్ ఫారుఖ్, అబ్దుల్ వలీ, లతీఫ్ షా పాల్గొన్నారు.

ఎంపిటిసి కుటుంబ సభ్యులకు పరామర్శ

స్వర్గీయ ఎంపిటిసి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

న్యాల్‌కల్, మార్చి 2, ప్రభాతవార్త: అకాల మృతి చెందిన మండల కేంద్రమైన న్యాల్‌కల్ ఎంపిటిసి సభ్యురాలు పడకంటి సంగమ్మ కుట